
సూచనలు ఇస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలి : కలెక్టర్

హనుమకొండ, నవంబర్ 2 : ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై పౌరులు సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను ఆమె సందర్శించారు. టోల్ ఫ్రీ నంబర్ 1950, సీ-విజిల్ యాప్ పని తీరును అధికారులను అడిగి తెలుసుకొని, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలను సీ- విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలన్నారు. ఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు, సెల్ నెంబర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇప్పటి వరకు సీ-విజిల్ యాప్ ద్వారా 49 కేసులు నమోదు కాగా అందులో ఏడు సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఇది ఇలా ఉండగా ఓటర్ వివరాల కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్ కాల్ చేసి, ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## బీఆర్ఎస్‌లోనే యువతకు ప్రాధాన్యం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ రాజు

న్యూశాయంపేట, నవంబర్ 2 : యువత రాజకీయంగా ఎదిగేందుకు బీఆర్ఎస్ సరైన ప్రాధాన్యం ఇస్తున్నదని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్ తెలిపారు. డివిజన్‌లోని బొల్లంవాడకు చెందిన వేల్పుల సాయికిరణ్(లడ్డు సాయి)తో పాటు పలువురు యువకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రాజు, శివశంకర్ కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు ఆదే ఉమేశ్, మాజీ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్, యూత్ నాయకులు వేల్పుల సందీప్, నిఖిల్ పాల్గొన్నారు.


మల్లేశాన్ని సన్మానిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## ఈగ మల్లేశానికి సన్మానం

హనుమకొండ, నవంబర్ 2 : వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఎన్నికల సమన్వయ కర్తగా నియామకమైన ఈగ మల్లేశంను బీఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. హనుమకొండ బాలసముద్రంలోని ఆయన నివాసంలో ఈగ మల్లేశాన్ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కాగా, తనను సమన్వయ కర్తగా నియమించినందుకు పార్టీ నాయకులకు ఈగ మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా..


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

హనుకొండ చౌరస్తా, నవంబర్ 2 : హనుమకొండ వడ్డేపల్లికి చెందిన చొల్లేటి రవికాంత్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబానికి అతడి స్నేహితులు అండగా నిలిచారు. హనుమకొండలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన దశదినకర్మలో పాల్గొని, బాధితులకు రూ.12లక్షల చెక్కును అందజేశారు. రవికాంత్‌రెడ్డి కూతురు చదువుకు కూడా ఆర్థికసాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బషీర్, విజయ్‌రావు, రామారావు, వినోద్‌రెడ్డి, నాగరాజు, సాయి గ్రూప్స్, సురేశ్, పరమేశ్, అరుణ్ రెడ్డి, శ్రీహరి, గోపి పాల్గొన్నారు.

# గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా

- వీధి వ్యాపారులంతా ఆర్థికంగా ఎదగాలి
- చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

హనుమకొండ, నవంబర్ 2 : తనను గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండలోని చిరు వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో అశోకా జంక్షన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు చిరు వ్యాపారులంతా కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలు ఉన్నారన్నారు. వీధి వ్యాపారులు కూడా అధికంగా ఉన్నారని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో చిరు వ్యాపారులను ట్రాఫిక్, మున్సిపాలిటీ వాళ్లు అనేక ఇబ్బందులకు గురి చేసేవారన్నారు. కానీ, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత చిరు వ్యాపారులకు అండగా నిలుస్తున్నామన్నారు. ట్రాఫిక్, మున్సిపాలిటీ అధికారుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. వ్యాపారులంతా కలిసి నిబద్ధతతో పనిచేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు చిరువ్యాపారులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కో వినయ్ భాస్కర్, కేసీఆర్ లాగా ప్రచారం చేసి, బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. మైనార్టీ బంధు, బీసీ బంధు, దళిత బంధు లాంటివి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, రూ.400కే గ్యాస్ సిలిండర్, మహిళలకు నెలకు రూ.3 వేల భృతి అందించనున్నట్లు తెలిపారు. వీధి వ్యాపారులు, కార్మికులకు అండగా మే నెలలో కార్మిక మాసోత్సవాన్ని నెలరోజుల పాటు నిర్వహించామని తెలిపారు. వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాగా, సమావేశంలో మౌనిక అనే పీజీ విద్యార్థిని తాను చిరు వ్యాపారం చేసుకోవడానికి వినయ్‌భాస్కర్ ఎంతగానో సహాయ సహకారాలు అందించారన్నారు. సునీత అనే మహిళ మాట్లాడుతూ తన కుటుంబం కష్టకాలంలో ఉన్నప్పుడు చీఫ్‌విప్ వెన్నంటి ఉండి, ఆదుకున్నారన్నారు. కొడుకు మెడిసిన్ సీటు వస్తే ఆర్థికంగా సాయం చేశారన్నారు. కన్న తల్లిదండ్రులు, బంధువులు ఎవరూ ఆదుకోలేదని, కానీ ఒకేసారి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్తే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారని కన్నీటి పర్యంతమయ్యారు. ఖాసీం సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు ఖుద్దుస్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు సత్తార్, ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్, నాయకులు హరిచంద్రు, రాహుల్, సర్వర్, వెంకన్న పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**మంచి రోజు నామినేషన్ వేస్తా..**

హనుమకొండ: శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ఓ మంచి రోజు చూసుకొని నామినేషన్ వేస్తానని తెలిపారు. శుక్రవారం భద్రకాళి అమ్మవారి దర్శనం అనంతరం పండితులను అడిగి 8,9,10 తేదీల్లో నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేసే ముందు భద్రకాళీ అమ్మవారితోపాటు వడ్డేపల్లిలోని పోచమ్మ తల్లిని దర్శించుకోనున్నట్లు వినయ్‌భాస్కర్ వివరించారు.

# ‘దాస్యం’ గెలుపు కోసం విస్తృత ప్రచారం

### ఇంటింటికీ తిరుగుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాజీపేట, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి చీఫ్ విప్, పశ్చిమ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. కాజీపేట పట్టణంలోని 47, 62 డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా గురువారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్, మహ్మద్ ఫర్హాన్, పాలడుగుల శివకుమార్, మార్యాల కృష్ణ, పనునూరి మనోహర్ ఆధ్వర్యంలో బాపూజీనగర్, ఇంపీరియల్ కాలనీ, బూడిదగడ్డ, రహమత్‌నగర్, సోమిడి, విష్ణుపురి తదితర బూత్‌లలో గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ల ఇన్‌చార్జీలు శిరుమల్ల దశరథం, సుంచు కృష్ణ, బస్వ యాదగిరి, పనునూరి మనోహర్, దువ్వ కనకరాజు, సుంచు రఘు, జేరిపోతుల వెంకన్న, నగేశ్, శ్రీనివాస్, బొట్టురాజు, గోవర్ధన్, పాము రాజేశ్, శంకర్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, సాంబయ్య, నర్సింగరావు, రాజేందర్, ఉప్పల్‌రావు, యాదగిరి, శ్రీధర్, కుమారస్వామి, రజాక్, జిలాని, ఇమ్రాన్, షుకూర్, ఇమాం, ముజాహిద్, షారూక్, ఇలియాజ్, సహాద్, షాఖుర్, చాణిక్య పాల్గొన్నారు.


గిర్మాజీపేట : 29వ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న దాస్యం రేవతీ భాస్కర్

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దాస్యం వినయ్‌భాస్కర్ సతీమణి రేవతీ భాస్కర్ కోరారు. గురువారం రాత్రి ఆమె 29వ డివిజన్ రామన్నపేట బొడ్రాయి, పాపయ్యపేట చమన్, మసీదు ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి దాస్యం గెలుపుకై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ అభివృద్ధి నిరోధకుల మాటలు నమ్మవద్దన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం బీఆర్ఎస్ వైపే ప్రజలందరూ ఉన్నారన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, కల్పలత సూపర్‌బజార్ వైస్‌చైర్మన్ ఎండీ షఫీ, రాచర్ల రాము, వాడిక నాగరాజు, పూజారి కుమారస్వామి, తాళ్లపల్లి రమేశ్, రాజు, రామగిరి ముకేశ్, మాల్వే రాజు, సబ్బాని రాజు పాల్గొన్నారు. అలాగే, మేయర్ గుండు సుధారాణి ఆదేశాలతో పాపయ్యపేట చమన్, ఓ‌ఎస్‌నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో 94వ బూత్ కన్వీనర్ గట్టు చందు, నాయకులు గట్టు శివ, సింగారపు రమేశ్, ఇల్లందు శశిధర్, గునిగంటి చందు పాల్గొన్నారు.

**31వ డివిజన్‌లో..**


న్యూశాయంపేట : చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకుందామని 31వ డివిన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. డివిజన్‌లో బొల్లెనవాడ, తూర్పువాడ, ఎస్సీకాలనీ, రాసమల్లవాడలో డివిజన్ ఇన్‌చార్జి జోరిక రమేశ్, మాజీ కార్పొరేటర్లు మాడిశెట్టి శివశంకర్, వేల్పుల మోహన్‌రావు, నాయకులతో కలిసి ప్రచారం చేశారు. పదేండ్లలో చీఫ్ విప్ చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆలకుంట్ల వెంకన్న, మాజీ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్, సీనియర్ నాయకులు గుండు సదానందం, జానకీ రాములు, గన్నారపు ప్రసాద్, మామిండ్ల సురేశ్ పాల్గొన్నారు.

**5వ డివిజన్‌లో..**

హనుమకొండ చౌరస్తా : గ్రేటర్ 5వ డివిజన్ దాసరివాడలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ పాల్గొని సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి మిర్యాల్కార్ దేవేందర్, డివిజన్ అధ్యక్షుడు బొల్లపెల్లి చందర్, ఉపాధ్యక్షుడు పండుగ సాగర్, శ్రీరాం కిరణ్‌కుమార్, రావుల సమ్మయ్య, ప్రభాకర్, నరేశ్, షఫీ, మీనయ్య, రాజు పాల్గొన్నారు.


కాజీపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


న్యూశాయంపేట : ప్రచారం చేస్తున్న కార్పొరేటర్


హనుమకొండ చౌరస్తా : దాసరివాడలో..